మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

● బహుజన కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు

మారోజు వీరన్న వర్ధంతి సభ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

బొడ్రాయిబజార్, మే 14 : బహుజనులంతా ఏకమై మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించి మారోజు వీరన్న ఆశయాలను కొనసాగించాలని బహుజన కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు అన్నారు. మారోజు వీరన్న 25వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 16 నుంచి 30 వరకు గ్రామ గ్రామాన నిర్వహించే సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మంగళవారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద సభ కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. మేమంత మందో మాకంత వాటా, అణగారి కులాల అందరిది అదే బాట అని మూడు దశాబ్దాల కిందటే మారోజు వీరన్న పోరాటం కొనసాగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బహుజన కార్మిక సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదల శ్రీనివాస్, బానాల విజయ్‌కుమార్, బహుజన మహాసభ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకన్న, ఉపాధ్యక్షుడు మాంద్ర మల్లయ్య, రాష్ట్ర నాయకులు నారగోని వెంకట్, బుడిగం మల్లేశ్‌యాదవ్, కూలిరాయి సంఘం జిల్లా నాయకుడు బొల్లం లింగయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఆమృనాయక్, సీపీయూఎస్ఆర్ఎం ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూరి నర్సయ్య పాల్గొన్నారు.

కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలపై అసత్యాలను ఖండిస్తున్నాం

● ఎల్‌హెచ్‌పీఎల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోట్యానాయక్

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్

కోదాడ టౌన్, మే 14 : కోదాడ కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలపై కొందరు వ్యక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎల్‌హెచ్‌పీఎల్ సంఘం పక్షాన ఖండిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోట్యానాయక్, ఉపాధ్యక్షుడు రాజునాయక్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న కళాశాల కిట్స్ కళాశాల అన్నారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘం నాయకుడిగా చలామణి అవుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదివే కళాశాలకు అనుమతులు రాకుండా ఫిర్యాదు చేయడం సమంజసం కాదన్నారు. కళాశాల విద్యార్థులకు ఎల్‌హెచ్‌పీఎస్ అండగా ఉంటుందన్నారు. త్వరలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ వీసీని కలువనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావునాయక్, నాయకులు సంజయ్‌గాంధీ, నాగరాజు, శివాజీనాయక్, బాలాజీనాయక్, బోజ్యానాయక్ పాల్గొన్నారు.

బీమా చెక్ అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సైదులు

తుంగతుర్తి, మే 14 : నాగారం మండలం పాస్తల గ్రామానికి చెందిన నాతి యాదమ్మ ఇటీవల మరణించారు. ప్రధానమంత్రి బీమా కలిగిఉండడంతో నామినీ నాతి సోమయ్యకు సహకార బ్యాంక్ బ్రాంచ్ తుంగతుర్తిలో సహకార సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు మంగళవారం రూ.2 లక్షల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, యాదగిరి, గణేశ్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి వీల్‌చైర్ అందజేత

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీల్‌చైర్ అందజేసిన పెట్రోల్ పంప్ నిర్వాహకులు

నూతనకల్, మే 14 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మండల కేంద్రంలోని నీలకంఠ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు మంగళవారం వీల్‌చైర్ అందించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి మాట్లాడుతూ.. వృద్ధుల ప్రయోజనార్థం పీహెచ్‌సీకి వీల్‌చైర్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో భీమిడి యుద్ధంరెడ్డి, భీమిడి అశోక్‌రెడ్డి, భీమిడి నారాయణరెడ్డి, మధుకర్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సగర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

భగీరథ చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీ ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్, మే 14: సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో సగర ఉప్పర హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీరడి భూపేష్ సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన భగీరథ జయంత్యుత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సగరులను బీసీడీ నుంచి గ్రూప్-ఏ లోకి మార్చాలని, ప్రతి సగర కుటుంబానికి 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సగర కార్పొరేషన్‌కు 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, చట్ట సభల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో దాదాపు ఎనిమిది లక్షలకు పైగా ఉన్న సగరులకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు గుజ్జ కృష్ణ, విజయేంద్ర సాగర్, హనుమంతు సాగర్, పార్థసారథి, జనార్దన్, నందగోపాల్, అనంతయ్య, జయంతి, ఉదయ్, నిఖిల్, హేమంత్ పాల్గొన్నారు.

కోదాడ కోర్టు భవన నిర్మాణ పనులు వేగవంతం చేయండి

మంత్రి ఉత్తమ్‌కు కోదాడ బార్ అసోసియేషన్ వినతి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పూలబొకె అందజేస్తున్న న్యాయవాదులు

కోదాడ టౌన్, మే 14 : కోదాడలో నూతన కోర్టు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి పలువురు న్యాయవాదులు వినతిపత్రం అందజేశారు. కోదాడలో 5 కోర్టుల భవన నిర్మాణానికి ఫిబ్రవరి 22న శంకుస్థాపన జరిగిందని, నిర్మాణ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదని ఈ సందర్భంగా వారి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నిర్మాణ పనులపై దృష్టి సారించి పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మేకల వెంకట్రావ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, న్యాయవాదులు ఈదుల కృష్ణయ్య, చల్లా కొండల్‌రెడ్డి, ముల్కా వెంకట్‌రెడ్డి, కేఎల్‌ఎన్ ప్రసాద్, బండి వీరభద్రం పాల్గొన్నారు.

కళ తప్పిన కృష్ణమ్మ

● అడుగంటిన నీటి నిల్వలు

బ్రిడ్జి వద్ద పరిస్థితి..

మఠంపల్లి, మే 14 : పదేండ్లుగా నిండుకుండలా పొంగి పొర్లిన కృష్ణమ్మ నేడు వెలవెలబోయింది. బిరబిర పరుగులిడితూ నిత్యం జలకళతో కనువిందు చేసే కృష్ణానది నేడు చిన్న పాయలా పారుతూ కళతప్పింది. ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎగువ ప్రాంతాల నుంచి సైతం వరద ప్రవాహాలు లేకపోవడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లో నీటి నిల్వలు తరిగిపోయాయి. దాంతో మఠంపల్లి వద్ద ఎప్పుడూ జళకళను సంతరించుకునే కృష్ణమ్మ ఇలా ఎండిపోయి దీనంగా కనిపిస్తున్నది.

మహాలక్ష్మిదేవి బ్రహ్మోత్సవాలు

అమ్మవారి చక్రస్నానంలో పాల్గొన్న భక్తులు

కోదాడ రూరల్, మే 14 : మండలంలోని తొగరాయి గ్రామంలో గల మరకత మహాలక్ష్మిదేవి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు రామకృష్ణమాచార్యుల అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని తీరొక్క పూలతో పూజించారు. అనంతరం చూర్ణోత్సవం, వసంతోత్సవం, అభిషేకం, చక్రస్నానం, పూర్ణాహుతిని నిర్వహించారు.

కార్యక్రమంలో బాలేబోయిన వెంకన్న, యాద ఉపేందర్‌రావు, గుండపునేని ప్రభాకర్, బుడిగం నాని, కొండల్‌రావు, వీరస్వామి, యాద మోహన్‌రావు, గుండెబోయిన వీరబాబు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నూతనకల్, మే 14 : మండలంలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల అబ్బసాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మంగళవారం ఆ గ్రామానికి చెందిన పసుల రవి, కేతం మహేందర్ వంద కేజీల బియ్యంను అబ్బసాయిలు కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో లింగాల రామచంద్రయ్య, జలగం యోగానందం, పసుల వెంకన్న, పసుల అశోక్, కొలిచెల్మ లింగయ్య, పసుల సుధాకర్, అనంతుల నాగలింగం, యాకస్వామి పాల్గొన్నారు.

బియ్యం అందిస్తున్న రవికుమార్

ఎన్‌హెచ్‌ఎంలో సుదీర్ఘ కాల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

రామ రాజేష్ ఖన్నా, ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రామ రాజేష్ ఖన్నా

సుల్తాన్‌బజార్, మే 14: జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో గత 24 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న సుమారు 17 వేల 541 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులని క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్, ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మంగళవారం ప్రభుత్వాన్ని కోరారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎన్‌హెచ్‌ఎం పథకం కింద సేవలు వినియోగించుకుంటున్న ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు మాత్రం ముందుకు రావకపోవడం దారుణమన్నారు. దీంతో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇదిలా ఉండగా, కోఠి కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలు ఇంకా రాలేదని తక్షణమే విడుదల చేయాలని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారి సర్వీసును వెంటనే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి అన్ని క్యాడర్‌లకు 510 జీవో వర్తింపజేసి న్యాయం చేయాలన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపలే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల మందికి 510 జీవో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కింద రెగ్యులర్ ఉద్యోగుల తరహాలో వేతనాలు చెల్లించాలన్నారు. మహిళా ఉద్యోగులకు 180 రోజులతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బొడ్రాయిబజార్, మే 14 : జిల్లా కేంద్రంలోని సూర్యాపేట టౌన్-2 పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సూర్యాపేట టౌన్ 2 ఏఈ యశ్వంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌వీ కళాశాల వద్ద ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు వెల్లడించారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ మొదటి విడుత, ఎన్‌టీఆర్ కాలనీ, చంద్రన్నకుంట, తాళ్లగడ్డ, ప్రియాంకకాలనీ, సీతారాంపురం, నాగులమ్మ గుడి, మామిళ్లగడ్డ, ముత్యాలమ్మ గుడి, ఎస్‌వీ ఇంజినీరింగ్ కళాశాల, ఆర్‌కె గార్డెన్, జనగామ క్రాస్ రోడ్, బాషానాయక్‌తండా, సదాశివరెడ్డి, ఫంక్షన్ హాల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయా ప్రాంతాల ప్రజలు విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

నారాయణఖేడ్ ఆర్డీడీపై చర్యలు తీసుకోవాలి

● టీఎస్ యూటీఎఫ్

గరిడేపల్లి, మే 14 : నిబంధనల ప్రకారం రెమ్యునరేషన్ చెల్లించాలని అడిగిన లోక్‌సభ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జ్ చేయించిన నారాయణఖేడ్ ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రణబోతు ప్రభాకర్‌రెడ్డి, ఎలకసైదిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జీఓ నంబర్ 691 ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గంలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పీఓ, ఏపీఓలకు రూ.3,150 చెల్లించారన్నారు. కానీ నారాయణఖేడ్‌లో రూ.2,400 మాత్రమే చెల్లించగా ఒకే నియోజకవర్గంలో రెమ్యునరేషన్‌లో తేడా ఏంటని ప్రశ్నించినందుకు యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ లాఠీచార్జ్ చేయించడం దారుణమైన చర్య అన్నారు. ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించిన ఆర్డీఓపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ తాత్కాలిక కార్మికులను పర్మినెంట్ చేయాలి

మేళ్లచెర్వు, మే 14 : గ్రామ పంచాయతీల్లో ఎన్నో ఏండ్లుగా చాలీచాలని జీతాలతో తాత్కాలిక కార్మికులుగా పని చేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని మేళ్లచెర్వు గ్రామ పంచాయతీ ఏఎన్ఎంలు అన్నెపంగు వెంకటి, జనిగ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. 1988 నుంచి నేటి వరకు తాత్కాలిక కార్మికులుగానే పని చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమను కాదని సీనియారిటీ లేని వారు పర్మినెంట్ చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తమను పర్మినెంట్ చేసి న్యాయం చేయాలని వారు కోరారు.

రేపు మేళ్లచెర్వు మండల సర్వసభ్య సమావేశం

మేళ్లచెర్వు, మే 14 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఖాజా అజ్గర్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అన్ని గ్రామాల ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్

చింతలపాలెం, మే 14 : మండల పరిధిలోని వెల్లటూరు గ్రామ శివారులో మంగళవారం పేకాట ఆడుతూ నలుగురు వ్యక్తులు పట్టుబడినట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. కారింగుల వెంకటేశ్వర్లు కల్లు అడ్డా వద్ద పేకాట ఆడుతున్నారనే సమాచారం రైడ్ చేసి నలుగురిని పట్టుకున్నట్లు చెప్పారు. రూ.1,500 నగదు, రెండు బైకులు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌గా నేహ

తండ్రి శ్రీనివాస్, తల్లి సుజాతతో నేహా

నేరేడుచర్ల, మే 14 : ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రభుత్వరంగ సంస్థలో నేరేడుచర్లకు చెందిన వనపర్తి శ్రీనివాస్, సుజాత దపంతుల కూతురు వనపర్తి నేహా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఏటీసీ)గా ఉద్యోగం సాధించింది. దేశ వ్యాప్తంగా 480 ఉద్యోగాల నియామకానికి జరిగిన పోటీ పరీక్షలో 3.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇటీవల వెల్లడైన ఫలితాల్లో నేహా ఏటీసీగా ఎంపికైంది. నేహా 1 నుంచి 9వ తరగతి వరకు స్థానిక ప్రగతి ఇంగ్లీష్ మీడియంలో, చిల్లేపల్లి సిటీ సెంట్రల్ స్కూల్‌లో పదో తరగతి చదివి 9.8 జీపీఏ సాధించింది. హైదరాబాద్‌లోని మాదాపూర్ నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీలో 467/470 మార్కులతో ఫస్టియర్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్, సెకండియర్‌లో 990/1000 మార్కులతో స్టేట్ 3వ ర్యాంక్ సాధించింది. 2017లో వరంగల్ ఎన్ఐటీలో సీటు సాధించి 2018-2022లో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసింది. విద్యాభ్యాసం అనంతరం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్‌గా పనిచేస్తూ ఏటీసీ పరీక్ష రాసి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. నేహా విజయం పట్ల ఆమె చదివిన పాఠశాల, కళాశాల యజమాన్యంతో పాటు తల్లిదండ్రులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

పలుచోట్ల మోస్తారు వర్షం

మఠంపల్లి : మండల కేంద్రంలో కురుస్తున్న వర్షం

మునగాలలో కురుస్తున్న వర్షం

మునగాల/మఠంపల్లి, మే 14 : మునగాల, మఠంపల్లి మండలంలో మంగళవారం మోస్తారు వర్షం కురిసింది. ఒక్కసారిగా వర్షం కురువడంతో వాతావరణం చల్లబడింది. ఎండ వేడిమి నుంచి ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. ఈదురు గాలులు వీయడంతో విద్యుత్ ప్రసారానికి అంతరాయం ఏర్పడింది.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

భగీరథుని ప్రయత్నం.. అందరికీ ఆదర్శం

డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

చిక్కడపల్లి, మే 14: పేదరికాన్ని చదువు ద్వారానే జయించడం సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ఆకాశం నుంచి గంగను భూమి మీదికి తీసుకుచ్చిన మహర్షి అందిరికీ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భగీరథ మహర్షి జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, బీసీ సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్, హరి కిషన్, మారుతి సాగర్, ఆంజనేయ, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వకుళాభరణం మాట్లాడుతూ, కఠినమైన తపస్సుతో ఇంత గొప్ప కార్యాన్ని సాధించిన భగీరథుని వారసులుగా సగరులు ఏదైనా సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు. గ్రేటర్ అధ్యక్షుడు మండల రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి వెంకటరాములు స్వామి, కోశాధికారి రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

'హరే కృష్ణ'కు ఎలక్ట్రిక్ వాహనం వితరణ

హరే కృష్ణ మూవ్‌మెంట్‌కు విరాళంగా అందజేసిన ఎలక్ట్రిక్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఫౌండేషన్ ప్రెసిడెంట్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ తదితరులు

మణికొండ, మే 14: నిరుపేదలకు అండగా నిలిచేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ ఎల్లప్పుడు నిరంతరాయంగా పని చేస్తున్నదని హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ అన్నారు. పేదలకు ఆహారం పంపిణీ కోసం హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్‌కు రూ.16.5 లక్షల విలువైన ఎలక్ట్రికల్ వాహనాన్ని ప్లంబింగ్, ఎలక్ట్రికల్ సొల్యూషన్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న సావరియా పైప్స్ సంస్థ విరాళంగా అందజేసింది. అయితే, ఈ వాహనాలను మంగళవారం ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సావరియా పైప్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుజిత్ అగర్వాల్ మాట్లాడుతూ, సమాజానికి తిరిగి ఇవ్వడం అనే ఒరవడిని సావరియా పైప్స్ యాజమాన్యం అవలంభిస్తుందన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో మెరిసిన ఏఎంఎస్ విద్యార్థిని

ముగిసిన ఆసియా స్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్

ఇ.శృతి

ఉస్మానియా యూనివర్సిటీ, మే 14: ఇటీవల ముగిసిన ఆసియా స్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థిని సత్తా చాటింది. బీ కామ్ రెండో సంవత్సరం చదువుతున్న ఇ.శృతి ఆ పోటీల్లో మన దేశానికి ప్రాతినిధ్యం వహించి, మొత్తం ఎనిమిది పతకాలు కొల్లగొట్టింది. వాటిలో ఏషియన్ యూనివర్సిటీస్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో నాలుగు బంగారు పతకాలు, ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఓపెన్ చాంపియన్‌షిప్‌లో నాలుగు కాంస్య పతకాలు ఉండటం విశేషం. ఈ పోటీలు ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు హాంగ్‌కాంగ్‌లో జరిగాయి. ఈ సందర్భంగా ఆమెను కళాశాల చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి, సెక్రెటరీ డాక్టర్ ఎన్.రజని, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఝాన్సీరాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.కరుణాదేవి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ.ప్రమీల, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో కళాశాల కీర్తి ప్రతిష్టలు చాటిడం తామందరికీ గర్వకారణంగా ఉందని ప్రశంసించారు.